రగిలిన పగ

దద్దనాల రంగనాయకమ్మ

నేను క్లాసులో అడుగుపెట్టేసరికి నా సీట్లో ఒక అమ్మాయి కూర్చునివుంది. నేరుగా వెళ్ళి నా పుస్తకాల మీద పుస్తకాలు పెట్టుకొంటూంటే "ఇది మీ సీటా?" అంటూ పక్కకి జరిగిందా అమ్మాయి. ఆ పక్క సీటు అమ్మాయి పొద్దుట రాలేదు. మరి, ఈ పూట వస్తుందో, రాదో. నేను నా సీట్లో కూర్చున్నాను. మధ్యాహ్నం ఇంటికెళ్ళని ఇద్దరు ముగ్గురబ్బాయిలు తప్ప క్లాసులో ఎవ్వరూ లేరు. నాకు కొత్తవాళ్ళని పరిచయం చేసుకోటం చాలా సర్దా. ఆ అమ్మాయిని మాటల్లోకి దింపాను.

"ఇక్కడ జాయినవ్వటానికొచ్చావా?" అన్నాను. అవునని తలూపింది.

"ఎవరు తీసుకొచ్చారు? జీతం కట్టేసి పేరు వేయించేశారా?"

"పేరు వేయించానని చెప్పాడు మా బాబాయి. తనే తీసుకొచ్చాడు."

"నీ పేరు?"

"సుబ్బలక్ష్మి"

"అన్నయ్యలుగాని, తమ్ముళ్ళు గాని వున్నారా? ఏంచేస్తున్నారు? వాళ్ళ పేర్లేమిటి?

"ఒక్క తమ్ముడు, నాలుగేళ్ళుంటాయి. పేరు శివభూషణ్. ఇంకో చెల్లివుంది. నాతోనే వచ్చింది, థర్డుఫారంలో చేరటానికి. ఆ అమ్మాయిపేరు నాగలక్ష్మి. నీ పేరు?"

"సంపత్. మీ నాన్నగారేం చేస్తారు? మీ బాబాయికూడా?.ఉద్యోగమా?"

"లేదు. మా బాబాయి ఇంటర్ ఫైనలియర్ చదువుతున్నాడు. మా నాన్నగారు పోష్టుమాస్టరు. మేము నూజివీడునుంచి వచ్చాం. ఈ క్లాసులో ఇంకా ఆడపిల్లలు ఎంతమంది వున్నారు?"

"నాతో ఎనమండుగురం. ఇవ్వాళ్టినుంచి నీతో తొమ్మండుగురం. పుస్తకాలన్నీ కొనేశావా? ఇంకా కొనాలా?"

"అన్నీ నూజివీట్లోనే కొనుక్కున్నా, ఇక్కడ పాఠాలెంతవరకూ అయ్యాయి?"

"ఇంకా మేం కొన్ని పుస్తకాలే కొనలేదు. పాఠాలేమీ అంతగా చెప్పటంలేదు. ఇంకా స్కూలు తెరిచి యిరవై రోజులైనా అవ్వందే. మీ యిల్లు ఎక్కడ?"

"ఆఫీసు వెనక"

"నిజమే. మర్చిపోయా. పోష్టుమాష్టారిల్లు ఇంకెక్కడుంటుంది? మీ నాన్నగారిపేరు? నాకు పేర్లు తెలుసుకోవటమంటే అదో సర్దా. ఏమీ అనుకోకు. ఇంకా మీ ఇంట్లో వాళ్ళ పేర్లేమిటి?"

"నాన్నగారి పేరు భుజంగరావు. బాబాయి పేరు నాగేంద్రరావు. మా అమ్మ పేరు శేషమ్మ. మాకో తాతమ్మ, అంటే నాన్నగారి నాయనమ్మ, అన్న మాట. ఆవిడ పేరు సీతమ్మ. అంతే ఇంకెవ్వరూ లేరు."

"ఇంకా వున్నారా మీ తాతమ్మగారు? మరి మీ తాతగారులేరా?"

"లేరు. ఆయన్నసలు మేమెరగం. కాని. ఆయన పేరు సుబ్బయ్యగారు."

ఇలాగ మేము మాటల్లో వుండగా తెలియకుండానే క్లాసంతా నిండిపోయింది. ఫస్టు బెల్ కూడా ఐంది. అందరి దృష్టులూ, తన మీదే వుంటంచేత కొత్తమ్మాయి కొత్త సిగ్గుపడిందిగాని, నా అండన కొంచెం ధైర్యంగానే వుంది. క్రమంగా నేను సుబ్బలక్ష్మికి మాష్టర్లను గురించి, స్కూలును గురించి అంతా వివరంగా చెప్పాను. ఆ ఒక్క పూటలోనే మాకు పరిచయం కొంచెం ఎక్కువైంది. మిగిలిన అమ్మాయిలు సుబ్బలక్ష్మిని పల్కరించారుగాని వాళ్ళకి, తనకీ అంతగా కలవలేదు. టైమయ్యాక గేటు కొచ్చేస్తుంటే "ఇవ్వాళ మా యింటికి రా సంపత్. రేపు మీ ఇంటికొస్తాను," అంది స్నేహంగా. సరేనని నేను సర్దాగా బయల్దేరాను.

* * *

వాళ్ళింటి కెళ్ళాను గాని నాకు చాలా ఆశ్చర్యంవేసింది. నన్ను హాల్లో కూర్చోబెట్టి సుబ్బలక్ష్మి లోపలికెళ్ళింది. నేను హాలంతా కలియజూస్తున్నా ఎక్కడచూచినా రెండు సర్పాలు ఆడుతున్న ఫొటోలే. వీథిగుమ్మం క్రాస్‌మీద రెండు సర్పాలు. ఒకే ఆకారంలో పడగలు విప్పుకొని, కృష్ణపాదాలు కనపడేలా, ఆడుతున్నట్టు కుట్టివుంది. హాల్లో ఒకమూల మనిషెత్తుండే బల్లమీద పాలరాతితో చెక్కబడ్డ రెండు సర్పాకారాల విగ్రహం వుంది. హాల్లోనుంచి లోపలికెళ్ళే గుమ్మంపైన గోడమీద అందంగా రంగులో ఒకేరకమైన సర్పాలు పెయింట్ చేయబడి వున్నాయి. ఇదేవిధంగా దృష్టిపడ్డచోటల్లా జంటసర్పాలు! నాకు ఏ నాగలోకంలోనో వున్నట్టనిపించింది. దీక్షగా క్రాస్‌పైనే చూస్తున్నా. ఇంతలో సుబ్బలక్ష్మి వచ్చింది కాఫీగ్లాసుతో.

"ఆ క్రాస్ మీద నేనే కుట్టాను బావుందా?" అంది గ్లాసు టేబుల్‌మీద పెడుతూ.

"మీరు నాగేంద్రుణ్ణి కొలుస్తారా! ఇంటి నిండా జంటసర్పాలే వున్నాయేమిటి? నాకు చాలా ఆశ్చర్యంగావుంది. క్లాసులో మీ అందరి పేర్లూ విన్నప్పుడు నాకు కొంచెం సందేహం కలిగిందికాని, అంతగా పట్టించుకోలేదు. మీ పేర్లు కూడా నాగ సంబంధమైనట్టున్నాయి. మీరు సర్పాలంటే యిష్టమా?" అంటూ ఎంతో ఆశ్చర్యంగా గుచ్చిగుచ్చి అడిగాను.

"మేము తప్పనిసరిగా నాగేంద్రుణ్ణి పూజించాలట. పేర్లు కూడా అవే పెట్టుకోవాలట. లేకపోతే ఏదో అనర్థం జరుగుతుందని మా పెద్దవాళ్లు చెప్తారు. సరేగాని ముందువ్వు కాఫీతాగు. మా యిల్లు చూపిస్తా." అంది తాపీగా. కాని నా ఆశ్చర్యం ఇంకా ఎక్కువైంది.

"నీ మాటలు నాకు నమ్మకం కలగటం లేదు. ఏం? ఎందుకు పూజించాలి? పూజించకపోతే ఏమి అనర్థం వస్తుంది? మీ పెద్దవాళ్ళు నీకు చెప్పలేదా?"

"ఎందుకు చెప్పలేదు? కావలిస్తే నీక్కూడా చెప్తుంది మా తాతమ్మ. అప్పుడే నమ్ముదువుగాని. ముందు కాఫీతాగు," అంది గ్లాసు అందిస్తూ.

నేను త్వరగా తాగేశాను. తర్వాత నన్ను సుబ్బలక్ష్మి లోపలికి తీసుకెళ్ళింది. లోపల గదుల్లో కూడా జంట సర్పా లాడుతున్నై. ముందు వాళ్ళమ్మని చూపించింది. "ఈ అమ్మాయేనమ్మ నా స్నేహితురాలు. ఈవిడికి మన నాగేంద్రుడి కథ కావాలట" అంది నవ్వుతూ, సుబ్బలక్ష్మి వాళ్ళమ్మతో. ఆవిడకూడా నవ్వి "మనింటి కొచ్చేవాళ్ళంతా యిలాగే అడుగుతుంటారు. తాతమ్మ దగ్గరికి తీసుకెళ్ళు. ఆవిడ ఓపిగ్గా చెప్తుంది-

"ఏమ్మా! నీపేరు సంపతని చెప్పిందిలే సుబ్బులు. అప్పుడప్పుడూ వస్తూండు," అంది. ఆతర్వాత సుబ్బులు నన్ను యింకోగదిలోకి తీసుకెళ్లింది. ఆ గదిలో కిటికీదగర మడతకుర్చీలో పండుతమల పాకులాంటి ముసలమ్మకూర్చుని కిటికీలోంచి కాంపౌండ్‌లోకి చూస్తోంది. సుబ్బలక్ష్మి ఆవిడ దగరగావెళ్లి వూపుతూ "తాతమ్మా, ఈ అమ్మాయి మా స్నేహితురాలే. మనిల్లు చూట్టాన్కొచ్చింది" అంది తాతమ్మ నాకేసి చూస్తూ "రామ్మా, కూర్చో, నీ పేరేంటమ్మాయ్?..." అంది ప్రక్కనున్న నాలుకాళ్ళ పీటను నాకు చూపిస్తూ. "నా పేరు సంపదలక్ష్మండీ," అంటూ కూర్చున్నాను. "అలాగా. మంచి పేరే. మరేమో మా సుబ్బులు నూజివీడు నుంచి స్నేహితుల్ని విడిచి వచ్చేస్తోంటే ఏడిచింది. ఆ అమ్మాయిలకీ దీనికీ ఎంతో స్నేహం. పోనీలే. దీనికి నువ్వు దొరికావు. మీరు స్నేహంగావుంటే అంతబెంగం వుండదు" అంది తాతమ్మ నన్ను చూస్తూ.

"అలాగే వుంటాంగాని, ఈ అమ్మాయి కటా, మన నాగేంద్రుడి కథ కావాలట. నువ్వు బాగా చెప్తావని తీసుకొచ్చా. మరి తొందరగాచెప్పు" అంది సుబ్బులు. "అలాగే చెప్తా. ఏం? నోరేమైనా అద్దెకు తేవాలా? అబ్బో. ఎంతమందికి చెప్పానో! ఇప్పుడా! అప్పుడా నాపడుచప్పుడు జరిగింది. ఇప్పటికి సుమారు అరవై ఏళ్ళయ్యుంటుంది. మర్చిపోదామన్నా మరుపు..."

"అసలేం జరిగిందండీ?" అన్నా ఆతృత పట్టలేక. తాతమ్మ ఒకతడిదగ్గు దగ్గి చెప్పటాని కుపక్రమించింది. సుబ్బలక్ష్మి తాతమ్మ పక్కమీద పడుకుంది వింటానికి.

* * *

నేను, మాచెల్లి, అంటే మాతోటికోడలు ఎంతో సఖ్యంగా వుంటూ కోడరికం చేశాం మా అత్తింట్లో. ఈ కాలంలో తోటికోడళ్ళు అంత సఖ్యంగా వుంటారా? అబ్బో. మాకూ వీళ్ళకీ పోలికేలేదు. ఏపనిచేసినా కలిసిచేసుకొనేవాళ్ళు. మా అత్తగారైనా మంచిమనిషే గాని, కాస్త యిరకతిరకలుండకపోతాయా? వినా సర్దుకుపోవాలి, ఏం? ఇంతకీ ఏమైందంటే, ఒకనాడు గోంగూర పప్పు వండటానికి గోంగూర కోసుకువద్దామని మేమిద్దరం పెరట్లోకెళ్ళాం. అబ్బో! అప్పుడు మా పెరడు ఎంత వుండేదో! ఎన్నిరకాల పొదులు, మొక్కలు, తీగలు, చెట్లువుండేవో! ఒకటేమిటి? ఒకవేపున ఆకుకూరలు, ఒక వేపున కాయకూరలు, ఒకవేపున పూల మొక్కలు, ఇంకోవేపున పళ్ళచెట్లు, అబ్బో! ఎక్కడని చెప్పగలం? రోజూ కాస్సేపు పెరడుపనే సరిపోయేది."

నాకు అసలు సంగతేమిటో వినాలని ఆతృతగా వుంటంచేత, ఈ ఉపోద్ఘాతమంతా విసుగనిపించింది. నా విసుగు కనిపెట్టిన సుబ్బలక్ష్మి "అసలు సంగతి చెప్పు తాతమ్మా తొందరగా," అని తొందర చేసింది.

"అయ్యో. చెప్తున్నానా? అంత తొందర పనికిరాదమ్మాయ్. వినమ్మా నింపాదిగా" అంటూ తాతమ్మ మడతకుర్చీలో సర్దుకూచుని, ముందుకొంగి నన్ను తట్టుతూ చెప్పసాగింది; "ఇంతకీ ఏమైందంటే, మేము

★ రగిలిన పగ ★

బుట్టలోకి గోంగూరకోసి, ఆ మొక్కలదగ్గిరే పెట్టి, కొంపాదు పిందెలేసిందేమో చూద్దామని, ఇంకా పైకెళ్లాం. కాస్సేపన్నీ చూచి తిన్నగా గోంగూర బుట్ట చంకనెట్టుకొని యింట్లోకొచ్చాం. మా తోటికోడలేమో ఇంకోపనిలో జొరబడింది. నేనేమో గోంగూర బాగుచెయ్యటానికి నులకమంచ తెచ్చి, వసారాలో వాల్చి గోంగూరబుట్ట కుమ్మరించా. ఏ ఆకుకూరలైనా, నులకమంచం మీద వేసి దులిపి బాగుచేశేవాళ్లంలే. అరగాకర కాయలైనా నులకమంచానికి పెట్టే వాము తారు, నీకూ తెలిసేవుంటుంది—ఆతర్వాతేం జరిగిందంటే, గోంగూర మంచంనిండా విడదీసి ఒక్కొ ఆకు బాగుచేస్తున్నాను. అలా చూద్దునుగదా, రెండు నులకతాళ్ళలాంటి పాముపిల్లలు మంచం వట్టెలట్టుకుని పాకుతున్నాయి! నా ఒళ్ళు గరిపొడిచింది. తగని భయంవేసింది. "బాబోయ్" అని కేక పెట్టా వనుకుంటా. అపక్కనే గట్టుమీద కూర్చుని మామరిదిగారు కవ్వంతాడు పేనుతున్నాడు. ఆయన గభాల్న వచ్చి మంచందగ్గరగా వంగి వాటిని చూట్టం మొదలెట్టారు. నాకేక విని మా అత్తగారు, తోటికోడలు పరిగెట్టుకొచ్చారు.

"ఎలావచ్చాయి వదినా ఇవి గోంగూరలోకి?" అని మా మరిది అడుగుతూంటే "ఇంకా చూస్తావేరా? వాట్ని చంపెయ్యక—చిన్నపామునైనా పెద్దకర్రతో కొట్టమనిశాస్త్రం—అయ్యో, అలా దగ్గరగా వంగకు" అనిమా అత్తగారు కంగారుపడింది.

"గోంగూరబుట్ట కింద పెట్టినప్పుడు దూరాయి కాబోలు" అంది మా తోటికోడలు ఆశ్చర్యంగా. పాముపిల్లలింకా అటు ఇటు పాకుతున్నాయి. మా మరిదిగారికేంతోచిందో మరి ఇంట్లోకి పరిగెత్తుకెళ్ళి ఓ తాటాకులబుట్ట పట్టుకొచ్చారు. ఏం చేస్తారోనని వెయ్యికళ్లతో చూస్తున్నాం.

"వాట్ని చంపెయ్యక, బుట్టెందుకురా?" మా అత్తగారు అడిగింది.

స్కానెడెక్స్
గజ్జి, దురదలు, పుండ్లు మొ॥
చర్మవ్యాధులకు దివ్యాంజనము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
లిమిటెడ్, మద్రాసు-30.

"చంపనే. పెంచుతాను" అంటూ మరిదిగారు ఆబుట్టలోకి వాటిని ఎక్కించారు.

"అయ్యో, పాముల్ని పెంచుకోవటమేంటిరా! విషప్పురుగు! కుక్కనీ పిల్లినీ పెంచుకోటం చూశాంగాని, ఇదేం విడ్డూరం అబ్బాయ్! నీకేం బాధ సమా? వాట్ని చంపెయ్యి" అంటూ అత్తగారు గోల పెట్టటం మొదలెటింది.

"అబ్బ అంత భయమెందుకేం? ఇవేం చేసేదుస్తాయ్? భర్వాలేదు గాని నేను పెంచుతాను జాగ్రత్తగా. మీకు భయమేస్తే దగ్గరకి రాకండి" అని ఆయన బుట్టలోని పాముల్ని అటూ ఇటూ తిప్పుతూ తిలకిస్తున్నాడు.

మేం మొంతమందిమి ఎన్నివిధాల చెప్పినా వినలేదు. పోనీ చంపబుద్దిగాకపోతే ఎక్కడైనా దూరంగా వదిలేసి రమ్మన్నాం. వినలేదు. ఈవిడ్డూరం విని వూళ్ళోవాళ్లంతా మాయింటికే ఎగబడేవారు. వాళ్లందరికీ చూపిస్తూ తిరిగి మూత పెట్టేస్తూ వుండేవారు మరిదిగారు. చూచేవాళ్లు కొందరు పెంచమని కొందరు వదిలెయ్యమనీ చెప్పేవారు. కాని, ఈయన ఎవరిమాటా వినిపించుకొనేవారుగారు ఇక- ఆయన ఎంతమంది చెప్పినా వినిపించుకోరని చెప్పటం మానేశాం."

అంతవరకూ చెప్పి తాతమ్మ కాస్సేపు ఆగింది. సమయంచూసి "అసలువాటిని ఎలా పెంచేవారండి? కరిచేవిగావా?" అని అడిగా.

"చెప్తాను గాదుటమ్మాయ్. విను మరీ. ఆయన ఓపిక్కి, ధైర్యానికీ ఆశ్చర్యపడాలి. సామానుగదిలో ఒక పక్క ఖాళీచేయించేసి, అక్కడ వుంచేవారు. వీటికోసం పెద్ద వెడల్పాటి బుట్ట ప్రత్యేకంగా అల్లించారు. చిన్న చిన్న చిల్లులుండేవి. కొన్నాళ్ళవరకూ అందులోనే వుంచేవారు. రోజూ రెండుపూటలా పాలుపోసేవారు. మేము మాత్రం భయమేసి ఆ చాయలకైనా వెళ్ళేవాళ్ళంగాదు—మళ్లా వాటికోసం పెరట్లో కొంతమేర ఒక గాబులా తయారుచేశారు. శుభ్రంగా గాలీ వెలుతురూ లోపలికొచ్చేవి. సన్నటి తీగల్తో తయారుచేసిందిగదూ, వీటి సందులో పడేసి తలుపు బిగించేస్తే, యిక అవి బయటికిగానీ, పైకిగానీ పోవటానికి వీలుండేదిగాదు. పైనకూడా తీగలమూత వుందికదూ, తేగలూ అవీ వచ్చేవిగావు. అవి అందులోనే కావలసినంత మేర తిరిగేవి. రోజూ సాయంత్రంపూట బుట్టలోంచి తీసి గాబులో కొదిలేవారు. ఈవిధంగా ఎంతో ఓపిగ్గా, శ్రమపడితే కొన్ని నెల్లకి కొంచెం ఎదిగాయి. చెప్పటం మరిచా. వాటిలో ఒకదాన్ని "సుబ్బయ్యా" అనీ, ఇంకోదాని "నాగయ్యా" అనీ పేర్లుపెటి పిలిచేవారు. చిత్రం అమ్మాయ్. దేనిపేరుపెట్టి పిలిస్తే అది తలెత్తిచూశేది! మరిదిగారు వాటిని మీద మీద కెక్కించుకొంటుంటే మా ఒళ్ళు గరిపొడిచేది.

ఏం భయంలేదు వదినా, ఇలా పట్టుకో అని దగ్గరకి తీసుకొస్తుంటే అంతదూరం పరిగెత్తిపోయేవాళ్ళం. మొదట్లో అంత భయపడేవాళ్లమా, రాను రాను మాకూ అలవాటై, భయంపోయిందమ్మాయ్. కొంచెం కొంచెం దగ్గరగా కూర్చుని తోకలమీద చేతులేసి నిమిరేవాళ్ళం. అవి ఏమీ చేసేవిగావు. చేతులమీద ఎగబాకేవి. ఒళ్లు జలదరించేది. ఈవిధంగా అవి రాను రాను బుట్టలో మానేసి ఇంట్లోనే తిరిగేవి, గాబులో వదలటంకూడా మానేశాం. అవి తిన్నగా పెరడంతా తిరిగేవి. "సుబ్బయ్యా, నాగయ్యా, ఎక్కడా? ఇలారండి" అని పిలిస్తే ఎక్కడున్నా సరే జరజరా పాకుకుంటూ వచ్చేసి పడగలెత్తి "ఎందుకు పిలిచావు?" అని అడుగుతున్నట్టుగా నిలబడేవి! "చీకటిపడిపోవటంలా? రండిక." అని కొప్పడి లోపలికొచ్చేస్తుంటే, తప్పజేసి భయపడ్తున్నట్టుగా, నెమ్మదిగా పాకుతూ వెనకబడేవి. పాలుపోస్తే తాగేసి పడుకోటానికి ఇంటి చూరులెక్కేవి. మా ఇంటి దూలాలు పెద్దవిగావుండేవికదూ, వాటిమీద పడుకొనేవి. అవి బాగా ఇంటిల్లిపాదికీ అలవాటుబడిపోయాయి. మా పాలేళ్ళకికూడా బాగా మచ్చికైపోయాయ్, మనుషుల్లో మనుషుల్లా మెలిగేవమ్మాయ్ వాటి విషపుగుణం ఏమైపోయిందోగాని," అంది తాతమ్మ వన్ను తట్టుతూ.

"మరి పెంపుడుకుక్కవుంటేనే ఎవరైనా యింటికిరావటానికి భయపడ్తారుగదా, అప్పుడు మీ ఇంటికెవరైనా వచ్చేవారాండి?" అన్నా.

"నువ్వన్నట్టు మా ఇంటికి రావటానికందరూ భయపడేవాళ్ళు. వీధిలో నిలబడి పిలిస్తే, మేము వెళ్ళి వాళ్లని లోపటికి తీసుకొచ్చేవాళ్లం. ఒకనాడేం జరిగిందంటే, నాగయ్యా, సుబ్బయ్యా, పెరట్లో తిరుగుతున్నాయి. మేము వంటింట్లో పనిచేసుకొంటున్నాం. ఒక పాములవాడు నాగస్వరం ఊదుతూ పాముని ఆడించటానికి తీసుకొచ్చాడు. ఆనాగస్వరం వినపడగానే సుబ్బయ్యా, నాగయ్యా పెరట్లోనుంచి జరజరా పాకుకుంటూ సరాసరి వీధిలో కెళ్ళిపోయాయి. వీటినిచూచి పాములవాడి దగ్గర పాము బుట్టలోంచి బైటపడి వీటితో కలిసిపోయింది. పాములాడికి కంగారెత్తి నా-

స్వరం మానేసి నోరెళ్ళబెట్టి చూస్తున్నాడు ఆ పాముల్ని మేం పెంచుతున్నామని వాడికేం తెలుసు? వాడిచుట్టూ చేరిన పిల్లలు గోల గోలగా అరవటం మొదలెట్టారు. మేమంతా చావిట్లోకొచ్చి చూస్తే యిలావుంది భాగోతం. సమయానికి మా మరిదిగారు ఇంట్లోనే వున్నారు. ఆయనకూడా బయటకొచ్చి, చూచి కోపపడ్డారు. వాటికేసి తీక్షణంగా చూస్తూ "ఏం నాగయ్యా మతిపోయిందా? ఇలా ఎగబడ్డారేం? భయభక్తులు లేకుండా పోతున్నా యనుకుంటా. సుబ్బయ్యా! తిన్నగా గాబులోకి పొండి. వెళ్ళండి" అంటూ గద్దించేసరికి, అవి గజగజా వణికిపోయి, నెమ్మదిగా చావిడికి ప్రక్కవరండాలో నుంచి పెరటిలోని గాబులో జొరబడ్డాయి. పాములాడి పాముకూడా వాటి వెంట గాబులో దూరింది. ఆ తర్వాత వాడు గాబుదగ్గరకొచ్చి తన పామునితీసి బుటలో పెట్టుకున్నాడు. అప్పట్నుంచీ వాటికి నాగస్వరమంటే ఇవమని తరుచు పాములాళ్లచేత వాటిదగ్గర కాస్సేపు వాడించేవారు. ఈ విధంగా పగలు నానా అల్లరీచేసి, రాత్రుళ్లు ఏ కాస్సేపు పడుకొనేవో. ఏమో, మళ్ళా మాకన్నా ముందే లేచిపోయేవి. తొలికోడి కూసాక మా మరిదిగారు లేచి మొహం కడుక్కొని పాలు తియ్యటానికి దూడల దొడ్లోకెళ్తే, వెనక ఇంటిదగ్గరి పడుకునే పాలేరు బిందెలకావడి తీసుకొని వెళ్లేవాడు. అబ్బో! అప్పుడు మా దొడ్డినిండా పాడిపశువులే. రోజూ రెండు పూటలా రెండేసి బిందెల పాలిచ్చేవి! అన్నీ మేం తాగేవాళ్ళమూకి లేదు. ఇంటిలో వాడకానికి పోను, బాటసారులకి దాహం ఇవ్వటానికి, మాలమండోళ్ళడిగితే పొయ్యటానికి యింకోబాన ఎప్పుడూ పాడితో పూరుతూ వుండేవి. ఈరోజుల్లోలాగ, ఆనాడు పాడి అమ్ముకుంటే పేలం సంపాదిద్దు మమ్మాయ్. ఎర్రగా మ్రిపూడల్లా కాచేసరికి అరిచేతి మందాన మీగడ కటుకొచ్చేది. మజ్జిగ చేసేసరికి పీకరాళ్ళంత వెన్న ముద్దలయ్యేవి. అప్పుడు మాఇంట్లో, ఇద్దరు కూద్రపాలేళ్లుండేవాళ్లే. వాళ్ళే తెల్లవారికూకాక వచ్చి, చెరోకబాన మజిగ చేసేవాళ్ళు. అంతంత బానలు చెయ్యటం ఆడవాళ్లం మావల్లనౌతుందా? అం ఇంతకీ ఏంచెపుతున్నాను? పాలకబురుకదూ? తొలికోడి కూసేసరికి పాలుతియ్యటం అయిపోయేది. ఇంటికి రాగానే సుబ్బయ్యనీ, నాగయ్యనీ పిలిచి పాలు పోసేవారు. సరిగ్గా అవేళకి, పేర్లు పిలిచిందేతడవుగా చూరుల్నించి దిగివచ్చి పాలుతాగి పెరట్లోకి పోయేవి. ఈ విధంగా మేమంతా ఆనందంగానే కాలం గడిపేవాళ్ళంగాని, పెళ్ళిళ్ళయి నాలుగేళ్ళవుతున్నా, మాకు పిల్లలు పుట్టటంలేదని, మా అత్తగారికిమాత్రం మహా దిగులుగానే వుండేది. "పాముల్ని బంధించి పెంచిన పాపానికి, పిల్లలు పుట్టటం లేదనేవాళ్ళు కొంతమంది. కాని మేము తల్లీ పిల్లా న్యాయంగావుండేవాళ్ళంగాని, వాటికేం చెరుపు చెయ్యలేదుగా!

ఇలా కాలం గడుస్తున్నకొద్దీ అవి ముసలివై పోసాగాయి. ఒకొక్కటీ, రెండేసిబారల పొడుగునా, ఇంతేసిలావునా, నల్లగా, ముడతలుబడిపోయి వుండేవి. ఉత్సాహమంతా చచ్చిపోయినట్టు మందకొడిగా వుండేవి. రాత్రుళ్ళు పాలుతాగేక, చూరులెక్కటానికి జవసత్వాలుడిగి పోయాయిగదూ, మహా ప్రయాసపడేవి. అది కనిపెట్టి మామరిదిగారు వెడల్పాటి బల్ల చెయ్యమని "వడ్లాబత్తుడికి పురమాయించారు. కాని ఇంతలోకే అంత ఘోరం జరిగిపోయింది" అని చెప్పి ఆగింది తాతమ్మ.

ఆవిడ మొహంలో కన్పించిన విచారాన్నిబట్టి, అదేదో భరింపరాని ఘోరమే వియ్యుంటుందని అనుకొన్నాను.

"చచ్చిపోయాయాండీ?" అనడిగా. అయ్యో! వాటికవి చచ్చిపోతే యింకేమమ్మాయ్! చేతులారా చంపుకొన్నాం. వాటి ఉసురు మాకు తగిలింది — అదే ఏమైందో చెప్తావిను — రోజూలాగే ఆరోజున కూడా తొలికోడికూసేసరికి మరిదిగారు పాలు తీసుకొచ్చేరు. యథాలాపంగా నాగయ్యా, సుబ్బయ్యా అంటూ రెండుమూడుసార్లు పిలిచారు. చూరుల్నుంచీ పాకి రాలేదు! మళ్లా పిలిచినా ఎక్కడా కదులుతున్నట్టయినా అలికిడవలేదు మా కాశ్చర్యం వేసింది. పెరట్లో కెళ్ళాయేమోనని పెరడంతా పొలిబొబ్బలు పెడుతూతిరిగారు. ఎక్కడాలేవు. "ఏమిటిది? విచిత్రంగా వుంది. ఎక్కడికెళ్ళాయి?" అనుకుంటూ ఆయన అటకంతా గాలించారు. మేము ఇల్లంతా అడుగడుగునా వెతికాం. ఎక్కడా అయిపు లేవు. మా కందరికీ తగని ఆశ్చర్యం వేసింది. పైగా వాటికేం ఆపద సంభవించిందోనని కంగారు పడిపోయాం. కొన్నేళ్లనుంచీ వుంటున్నవి, యీనాడేమై పోయాయా? అని దిగులుగా "ఎక్కడికైనా వెళ్లాయేమో, కాస్సేపటికో, ఇంకాస్సేపటికో వస్తాయేమో" అని ఆశతో ఎదురు చూడూ ఎవరిపనులు వాళ్ళు చేసుకొంటున్నాం. మరిదిగారింకా పేర్లెట్టి పిలుస్తూ వెదుకుతున్నారు. చుట్టుపట్ల ఎప్పుడూ వాటి ప్రసక్తిలేని, మాఆయనకూడా దిగులేసింది, వాటి సంగతి తెలియకపోయేసరికి. ఇది ఇలా వుండగా మజ్జిగ చెయ్యటానికి గదిలోకెళ్లిన పాలేళ్లిద్దరూ గావుకేక లెట్టారు. ఎక్కడివాళ్ళం అక్కడ, ఆగదిలోకి పరుగెత్తాం. అంతోకలికి అప్పుడు మాకళ్ళతో ఏం చూశామో, ఈక్షణానికి కళ్ళకి కట్టినట్టుంది! ఆ పాలేళ్లిద్దరూ వణికిపోతున్నారు. పెరుగు బానలు రెండూ గట్టు పక్కన దించి వున్నాయి. ఆ గట్టుమీద రెండుచోట్ల రెండు చితికిపోయిన మాంసపుముద్దలా 'నాగయ్యా', 'సుబ్బయ్యా' పడి వున్నాయి. మాకా దృశ్యం చూచేసరికి ఒళ్లు

తరచుగా మూత్రం వెలువడుచున్నదా?

చక్కెరతోగాని లేక చక్కెర లేకుండాగాని తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలిప్రమాదకరమైన చిహ్నము. శరీరాన్ని గుల్లచేయడమే కాకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని అరోజుకారోజు మృత్యువుకు ఆసన్నులిచేయును. ప్రథమదశలో శారీరక మానసిక శ్రమలకు యిష్టగించకుండుట, నడుములో నొప్పి, చూపు మాంద్యము, తొడల్లో తిమ్మిరి, నరముల బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. పై లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో, అధికదాహం, ఆకలి, గొంతు నోరు యెండుట, దురదలు, కాళ్ళలో వగుళ్లు తూకంతగ్గడం, శరీరమంతా పోట్లు, కీళ్ల నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, రాచపుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును

"వీనస్‌ధారమ్" మాత్రలు వాడి, అనేక వేలమంది తమబాధల నుండివివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి, "వీనస్ ధారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్య విధానప్రకారం అమూల్య ఓషధుల, శాకపదార్థముల, ప్వాభావిక క్షారముల సారముతో తయారైనవి. మూత్రములో పంచదార, పలుమూరు మూత్రవిసర్జనచేయు అవసరము, 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును. కొద్ది రోజులలోనే మీకు పగావికపైగా స్వస్థత చేకూరివట్లవిపించును. "వీనస్ ధారమ్" కొద్ది వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. నిరాహారముతో నుండే అవసరంలేదు. రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థములు తినికొనవచ్చును వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును ధర: 50 మాత్రల సీసా రు. 6-75 ప్యాకింగు పోస్టేజి ఉచితము.

లభించు స్థలము:

Venus Research Laboratory (A. P. W.)
P. O. Box No. 587, Calcutta

★ రగిలిన పగ ★

జలదరించింది. అదిరిపోయాం. 'అసలేం జరిగిందని' అడిగితే మాకేం తెలీదయ్యా, మళ్లీగ చేద్దామని పెరుగుబానలు దించబోతే ఎంతకీ వూడిరాలేదు. గట్టిగాలాగి కిందపెట్టాం. అంతే, మాకూ యిలాగే కనపడింది. భయమేసి కేకలెట్టాం" అన్నారు పాలేళ్ళు. అంటే రాత్రినుంచీ అవి, బానలకిందవుండి పోయాయన్నమాట. రాత్రి రోజులా పాలు తాగేసి, చూరులెక్కలేక, పాలబానలు పెట్టే గుంటల్లో గటుమీద చుట్టుచుట్టుకు పడుకున్నాయి కాబోలు పొరపాటువశాత్తూ చూడక, మ్రిపూడల్లా ఎర్రగా, సలసలా కాగే పాలబానల్ని పాలేళ్లు, పాముచుట్టల మీద పెట్టేశారు. అబ్బా! ఎంత బాధ పడ్డాయో! కదల్లేవు, మెదల్లేవు, పైన అగ్ని గోళాల్లాంటి పాలబానలు. మాసం కాలి కుతకుతా వుడికిపోతోంది. భరింపరాని బాధ. అవి బాధపడ్డ ప్రతీఘడియా, ఏళ్లపూళ్లైమమ్మల్ని పీడించింది. "ఇదంతా నా నిర్లక్ష్యమే. చేతులారా చంపుకొన్నాను నా నాగయ్యనీ, నీ; నా సుబ్బయ్యఅందరిదగ్గర చనువుగా మెసులుతున్నాయిగదా అని వాటిగురించి పట్టించుకోటం మానేశాను. వాటిని నా పొట్టన పెట్టుకున్నాను. ఆ నాడే పెంచకుండా వదిలేస్తే, అంతయమయాతన పొందేవి కావుగదా!" అంటూ మరిదిగారు భోరున ఏడ్చారు. కొంతసేపయాక దుఃఖం మింగుకొని "రాత్రి బానలెవరు పెట్టారు? కళ్లు మూతలుబడి పోయాయా?" అంటూ ఉగ్రనరసింహుడిలా గర్జించటం మొదలెట్టారు. రాత్రి బానలు పెట్టినవాళ్ళకి విషయం తెలిసి పరుగుపరుగున వచ్చి తాము చేసిన ఘోరం చూచుకొని పసిపిల్లల్లా ఏడ్చారు. "ఆముదం దీపం గుడ్డి వెలుర్లో సరిగ్గా కనిపించలేదట, అసలే నల్లగా వున్న పాములు అందులోమట్టి గట్టు. లేకపోతే మా చేతుల్తో యింత ఘోరం చెయ్యగలమా బాబూ?" అంటూ వాపోయారు. వాళ్ళనేమనగలం? అంతా ఖర్మ. లేకపోతే రోజూ చూరులెక్కి పడుకొనేవా వాడు ఎక్కలేకపోవాలా? గట్టుపక్కనున్న పెరుగుబానలు చూద్దుముగదా, పచ్చగా పసర్లు కక్కుతోంది పెరుగు. జీవితకాలంలో ఎప్పుడూ బయటబడని విషం, అగ్నిగోళాల క్రింద యమబాధపడుతున్నప్పుడు బయటబడిందేమోననిపించింది. ఆ మూగబాధలో ఎన్ని శాపనార్థాలుపెట్టాయో మమ్మల్ని! బ్రతికినంత కాలం ఎంత దయగా చూస్తేయేం? ఆఖరికి పేరు నిలబెట్టుకోలేకపోయాం—ఈ సంగతి పూరంతాపాకి జనం తేలయాని పట్టుగా వచ్చి మా యిల్లు చుట్టుముట్టారు. ఇక ఎంతసేపు విచారిస్తేమాత్రం ఏముంది? జరగవలసిందో, జరగకూడనిదో జరిగిపోయింది. గుండెనిబ్బరంచేసుకొని ఆ చితికిపోయిన పాముకళేబరాలకి దహనంచేసే ఏర్పాట్లు చేయించారు మా ఆయన. పూలబండిమీద వూరేగించి, గంధంచెక్కల చితిమీదపెట్టి మా మరిదిగారిచేత చితి అంటింపజేశారు. దహనం అయ్యాక అంతా యింటికొచ్చి పెరుగు బానల్ని ఆ గదిలోనే లోతుగా పాతిపెట్టించారు. అవి చచ్చిపోయినచోట రెండుకంచు విగ్రహాలు ప్రతిష్ఠించాలని పురమాయించారు. మేమంతా మైలపట్టాం. ఇంట్లో నాగయ్య, సుబ్బయ్య అనే ఇద్దరు మనుషులు పోయినట్టుగానే చిన్నదినం, పెద్దదినం, సంవత్సరీకం చేయించాలన్నారు. అలాగే చేయించారు. మేము కొన్నాళ్ళవరకూ మనుషుల్లో పడలేదు. చెప్పటం మరిచా. ఆ రోజున పాల బానలు పెట్టినవాళ్ళల్లో ఒకడు మనేదిపెట్టుకొని, చెయ్యరానిపని చేశానని భయపడి మంచంపట్టి చచ్చిపోయాడు. ఇంకొకడు పొలంగట్టెమ్మట తిరుగుతుండగా నాగుబాము కరిచి యమబాధపడి నిమిషాల మీద ఎగిరిపోయాడు. అటుతర్వాత మా బాధలు బయటబడ్డాయి" అంటూ చెప్పుకొస్తున్న కాంతమ్మను ఆపి "కాంతమ్మగారూ. ఒక్క సంగతి. పాలబానలు గట్టుమీద పెట్టేకా 'తోడంటు' వేసేవారా?" అని నా సందేహం అడిగాను. ఆవిడ తల పంకించి "అవునమ్మాయ్. సూర్యాస్తమయం అవుతోంటే పశువులు పొలాల్నుంచీ దొడ్డికొచ్చేశేవి. వెంటనే పాలు తీసి, యింటికి తెచ్చి దాళ్ళుకేసి కాగబెట్టేవారు. అంతలోకే మరిదిగారు సుబ్బయ్యకీ, నాగయ్యకీ పాలుపోసేవారు. అవి ముసలి వవటంచేత పాలు తాగినవెమ్మటే పడుకోవటానికి వెళ్ళిపోయేవి. పాలు బాగా మరిగాక పాలేళ్ళు, పాలబానల్ని గదిలోపెట్టేసి, మిగతా పని చేసుకొనేవారు. అప్పటికి కనుచీకటి పడే

ఆ ఏనుగుగజ్జి
తలమీది చర్మవ్యాధి
లేకచిడుమును
జామ్-బక్‌తో నివారించండి

Zam-Buk

జామ్-బక్ చర్మవ్యాధుల నివారణకు ప్రపంచంలో సర్వోత్కృష్టమైన మలామా. జామ్-బక్ ఒరుపుల పుండ్లను మాన్పుతుంది; తీటను పోగొడుతుంది. జామ్-బక్ చర్మం లోనికి ఇంకి, వ్యాధిగ్రస్తమైన చర్మం పొరలను పరిశుద్ధమొనర్చి, చర్మానికి తిరిగి సత్వరం సౌందర్యం, ఆరోగ్యం చేకూర్చుతుంది విషపుపుండ్లు, వ్రణాలు, వాపుల నివారణకు, క్రిమి కాటు విషాన్ని హరించుటకు, ఒరిపి, అతివి, పుండు పడిన పాదాల బాధోపశమనానికి, బాధానివారణకు కూడా జామ్-బక్ అద్భుతంగా పనిచేస్తుంది.

జామ్-బక్‌లో అమూల్యమైన ఇతర ఔషధవస్తువులతోపాటు, బాధ నివారణశక్తి, క్రొత్తచర్మాన్ని పుట్టించేశక్తి, ఇంకా ఇతర మగుణాలుగల క్లోరోఫిల్ కూడా చేరివున్నది.

జంతువులకొవ్వు చేరలేదని హామీ కలదు.
జామ్-బక్ మీదగ్గర ఉంటే ఎప్పటికీ మేలే.

మందుల షాపుల అందరివద్ద లభిస్తుంది.

సోల్ ఏజెంట్లు: దాదా & కో, 86, సైనప్పనాయక్ వీధి, మద్రాసు-8.

దంతే. అటుతర్వాత, మగాళ్ళ స్నానాలు, భోజనాలూ, అయ్యాక మేము స్నానాలు చేసి, కబుర్లాడుకుంటూ భోంచేసి, వంటిల్లు సర్దుకొని, చావిట్లో కొచ్చేవాళ్ళం. సరిగ్గా పడుకొనేసరికి, ఈ రోజుల్లో లెక్క ప్రకారం తొమ్మిది దాటేదనుకొంటా. అప్పటికి పాలు చల్లారుతాయని మా అత్తగారు 'తోడంటు' వేసి వచ్చి పడుకొనేవారు. ఆనాడుకూడా ఆవిడ తోడంటు పెట్టి వచ్చారు గాని, బానలకిందవున్న వాటి నెలా చూడగలరు? ఏమంటావ్? అటుతర్వాతేం జరిగిందో చెప్తా విను—మేము నెమ్మదిగా విచారం మర్చిపోతున్నాం. నాకూ, మా తోటికోడలికీ కూడా నెలతప్పింది. ఇంట్లో మళ్ళా అందరి మొహాలమీదా ఆనందం కనపడసాగింది. పెళ్ళైన ఎన్నాళ్ళకో సంతాన ప్రాప్తి! ఎవరికడుపులో వాళ్ళం ఎన్నెన్నో కలలు గనేవాళ్ళం కాని, మా కలలన్నీ కల్లలైపోయాయి. మా కిద్దరికీ పుట్టిన పిల్లలు గుడ్డివాళ్ళు. వాళ్ళైనా బ్రతక్కుండా పురుట్లో పోయారు. అటుతర్వాత మళ్ళా గర్భిణీ—కానీ మళ్ళీ నిరాశే. కలిగేసంతానమంతా అంగవైకల్యంగానే వుండేది. ఇలా కొన్నేళ్లు ఇంటిల్లిపాదిమీ కుమిలిపోయాం. కానీ, ఏం చెయ్యాలో తెలిసేదిగాదు. ఎవరో పెద్దలు చెప్పిన మీదట 'నిత్యానాగయ్యనీ, సుబ్బయ్యనీ పూజచేసుకొంటామనీ, తమ పేర్లే, కలిగే సంతానానికి పెట్టుకొంటామనీ, మా తప్పులు మన్నించి కనికరించమనీ' నాగయ్య, సుబ్బయ్య కంచువిగ్రహాల ముందు మోకరిల్లి వేడుకొన్నాం. వారు మమ్మల్ని క్షమించారని మా భావం. అప్పుడు మా గర్భాలు నిలిచాయి. మా అబ్బాయి పేరు సుబ్బయ్య. సుబ్బులు తాత. ఇకమీదట మా వంశంలో వారందరి పేర్లూ అవే. సుబ్బులు తల్లిపేరు పెళ్ళికాకముందు ఏదో వుండేది గాని, మార్పించాం. ఆనాడు జరిగినకథ ఇలా చెప్పటానికి నేనూ, మా తోటికోడలూ బ్రతికివున్నాం. అంతే. మేమెప్పుడూ పాములు కనబడితే చంపము. ఇదీ మా నాగేంద్రుడి కథ" అని తాతమ్మ వెనక్కి జార్లాబడింది.

తాతమ్మ చెపుతున్నంతసేపూ నాకు వివిధానుభూతులు కలిగాయి. నిజంగా జరిగిందా? అని సందేహం కలిగినా నమ్మాను. కిటికీలోంచి బయటికి చూసేసరికి చీకటిపడుతోంది. సుబ్బులుకేసి చూశాను. నిద్రపోతోంది.

"అది చాలాసార్లు విన్నదిలే" అంది తాతమ్మ.

నేను తట్టేసరికి సుబ్బులు లేచింది. "తాతమ్మగారు చెప్పటం అయిపోయింది. పొద్దుపోతోంది, వెళ్దా" అన్నా.

"ఇట్టే నిద్ర పట్టేసిందే" అనుకొంటూ సుబ్బులక్ష్మి హాల్లోకి నడిచింది. నేనూ వెంబ

బాగా ఆడా! ఒకే ఒకసారి తోముకుంటే
కాల్గేట్ డెంటల్ క్రీమ్
85% వంతుల వరకు

దంతక్షయం

దుర్గంధం
కలిగించే
క్రిములను

తొలగిస్తుంది

ఇండియాలో విశేషంగా
అమ్ముడవుతున్న టూత్‌పేస్టు!

ఎకానమీ సైజు కొనండి—
ఆదాచేసుకోండి!



కాల్గేట్ ఒక్కటే ఈ మూడింటినీ చేస్తుంది!
పండ్లను పరిశుభ్రంచేస్తూనే
దుర్గంధాన్ని నివారించి,
దంతక్షయాన్ని నిరోధిస్తుంది!

సత్ఫలితాలకు
సర్వదా వాడండి.
కాల్గేట్
టూత్
బ్రష్

సరస విరసాలు

ఏ శుభముహూర్తాన అయిందోగాని మా వివాహం—నాకూ మా ఆవిడకు తూర్పు తెల్లారటమాలస్యం, చుక్కెదురు. నేను ఏదో బింకంగా—నిండుగా ఉండాలని అతి తెలివిగా మాట్లాడుతూ తీరా ప్రొద్దుక్రుంకే సరికి తెల్లమొహం వేస్తుండేవాడిని. తలుచుకుంటే నాకే విపరీతంగా తోస్తుంది. అసలు నా కప్పుడప్పుడూ అనుమానం కలుగుతూ ఉంటుంది.—నేనంటే ఇంటావిడకు లవలేశం అసంతృప్తి ఏమోనని.

మరి పుస్తకాలలోనే చదివిందో, ఎవరి ఉపన్యాసమో, లేక చెప్పుడు మాటలే విన్నదో—ఎక్కడన్నా ప్రత్యక్షంగానే చూచిందో ఏమోకాని—నన్ను సరసం తెలియని వాని క్రింద జమకట్టి పారేసింది. పోనీ ఆ మాట తనలో తాననుకొని ఊరుకోకూడదూ ఉహూఁ! పొరుగింటి పుల్లమ్మతో అనేసింది. ఆ మాట నానని నువ్వుగింజలాగా అనోటా ఆనోటా పడి నా కర్ణతాడితమైంది.

నిజం చెప్పాలంటే సరసమంటే ఏమిటో నాకు తెలియదనే చెప్పాలి. అయినా! ఆలుమగల మధ్య సరసాలంటూ ఉంటాయా అనే ధర్మ సందేహం. ఉండనువో! అవి అందరికీ తెలిసేటట్లు బహిరంగంగా ఉంటాయా? బావా మరదులు—బావా మరదళ్ళు—ఇంకా వరసైన వారితో సరసాలూ ఆడవచ్చు—అవసరమైతే అవకాశం ఉంటే వసంతాలూ చల్లవచ్చు.—

అంతేకాని, పదిమందికీ తెలిసేలా, అందులోనూ, ధర్మపత్నితో సరసమాడటం ఎలాగు? చేసుకున్న దానిని నలుగురిలో చిన్నబుచ్చటం ఎక్కడన్నా సరసమనిపించుకొంటుందా—పైగా అలా చేస్తే చూచినవారు—అల్లాంటి వాడిని సరసుడు కాడంటారు. ఎంతకూ నా సమస్యలు అపరిష్కృతంగానే నిల్చిపోయినై.

ఇలా కాదనుకొని నామటుకు నేనొక నిర్ణయాని కొచ్చాను. బహిరంగంగా మా ఆవిడతో సరసాలాడే దమ్ములేదు. ఒకవేళ గుండె దిటవుచేసుకొని ఆడదామన్నా చేతకాదు. ఇంకపోతే ఏకాంతంలో మాత్రమే కావలసినంత అవకాశం. అనుకోవటమే గాని అక్కడ మాత్రం అంత అవకాశం ఉంటుందన్న నమ్మకం ఆలోచించిన కొద్దీ సన్నగిలుతోంది. ఏదో విధంగా ఆమెను ఏడిపించడమే కదా పర్యవసానం. అంటే ఏడిపించటమంటే నా ఉద్దేశం సరసమాడటమనే గాని వేరే దురుద్దేశం కాదు. మరి సరసమంటే సారాంశం నలుగురి ముందూ, ఎదుటివారిని అపహాసించటమేగదా అని, అందుకోసం తీరికైనప్పుడల్లా సాధనచేసేవాడిని.

కాటూరి విజయ సారథి

నాకు రోజూ రాత్రి పడుకోబోయే ముందు ఒక గ్లాసెడు పాలు త్రాగటం చిన్నతనంనుంచీ మా నాయనమ్మ అలవాటు చేసింది. ఏ సందుపాటునో ఆ గ్లాసెడుపాలు తీసుకువచ్చి మా ఆవిడ నా పడకగదిలో పెడుతుంది.

'బాగు బాగు. వజ్రంవంటి ఆలోచన తట్టిందిరా' అనుకొని-గుట్టు చప్పుడుకాకుండా, నాయనమ్మ. పిల్లలు నిద్రపోయాక, వెళ్ళి, మా ఆవిడని తట్టిలేపాను. ఆమె కళ్ళు నులుముకొంటూ లేచింది. మృదువుగా ఆమె చేతిని గ్రహించి, నా మంచం దగ్గరకు తీసుకువచ్చి-"ఇవ్వాళ పాలు పెట్టలేదా?" అని అడిగాను.

ఇంత ఆలోచించి, తెలివిగల పనిచేశాననే అనుకున్నానుగాని, కళ్ళయెదుటఉన్న పాలగ్లాసు తీసి ఎక్కడన్నా చాటున పెడదామన్న ఆలోచన తట్టకపోయింది. వెతగ్గా వెతగ్గా నాకు సరసమాడటానికి ఆ పాలగ్లాసే దిక్కయ్యేసరికి తీసి దాచివేద్దామన్న సంగతే స్ఫురించలేదు. శ్రీమతి నిద్రమత్తులో ఉందేమో, కొంచెం విసుగ్గా "అదేమిటి ఎదురుగుండా ఉంటేనూ-యీ భాగ్యానికే నిద్దర లేపాలా-" అంది-

నాకూ కొంచెం కోపం వచ్చినా, తమాయించుకొని, ముద్దుగా-లాలనగా-ఇలా తీసుకురావోయ్ అన్నాను. మా పెళ్ళయిన క్రొత్తలో "ఏమోయ్" అని అంటూ ఉండేవాడిని. రాను రాను ఇద్దరు పిల్లలు పుట్టేసరికి ఎవరన్నా వింటే నవ్విపోతారేమోనని "ఏమే" అనే అనడం ప్రారంభించాను. నాటిరాత్రి ఉన్నట్టుండి అలా "ఏమోయ్" అని పిలిచేసరికి నాకే క్రొత్త అనిపించింది. ఆ మాటతో మా ఆవిడ ముఖంలోనూ కాస్తంత చిరునగవు మెరపు తళుక్కుమన్నది. ఓహో! మన సరసం రసభరితమై పాకాన పడుతోందిరా అని గర్వించాను.

శ్రీమతి చిన్ననాటి సంఘటనలు తలపుకు తెచ్చుకొన్నదో ఏమో ఒక క్రొత్త గమనంతో, ఒయ్యారంగా వెళ్ళి గ్లాసు తెచ్చి చేతి కందించింది. నేను ఆమె పాణిగ్రహించి సరసన కూర్చోబెట్టుకొని "ఏమే! రోజూ నేను పాలుతాగుతూనే ఉన్నానుగా-ఇవ్వాళ ఇద్దరం కలిసితాగుదాం" అన్నాను. మా ఆవిడా అందుకు ఒప్పుకొన్నది. "ఐతే ముందు నువ్వుతాగి తరవాత నాకియ్యి" అన్నాను. "అలాకాదు ముందు మీరుతాగాలి, తరవాత నేను" అని నానోటి కందించింది పాలగ్లాసు. శ్రీమతి ప్రేమానురాగాలకు నా మతిపోయిందో, లేక సరసమాడాలనే అత్యాసక్తిలో మరచిపోయానో గాని, మొత్తానికి ఆ చంద్రవదనాన్ని చూస్తూ, కళ్ళతో సౌందర్యాస్వాదనచేస్తూ గ్లాసెడుపాలూ త్రాగి, దానికి వట్టి గ్లాసు చేతికిచ్చాను. ఇంకా ఆగ్లాసులో పాలున్నాయనే భ్రమతో అమితాప్యాయంగా గ్లాసు అందుకొని నోటగరచి వంచుకొంటే చుక్కపాలు లేకపోయేసరికి - నా వంక చురచురా చూసింది. నేను పెద్ద ఘనకార్యం చేసినవానిలాగా విరగబడి నవ్వాను.

నిజానికి పాలు అన్నీ నేనే త్రాగుతున్నాననే జ్ఞానం నాలో లేదనుకోండి. అయినా, అనుకోకుండా జరిగినా, అందులో నా ప్రయోజకత్వం లేకపోయినా, ఆ సంఘటన కూడ నాకు గర్వకారణమయింది. అది చరచరా వెళ్ళి ముసుగు బిగించి పడుకుంది. ఓహో కోపం వచ్చింది గాబోలనుకొని ముక్కిన పేనల్లే పడుకున్నాను.

తెల్లవారిం తర్వాత ఆమె ముఖం చూడాలంటే కాస్త సిగ్గనిపించింది. 'ఆడక ఆడక సరసమాడితే ఇలా పరిణమించిందేమిరా భగవానులూ' అని నా దుర్విధిని అప్రయ

రగిలిన పగ

డింది. మళ్ళా జంటసర్పాల ఫోటోల్ని తదేకంగా చూశా. వాటిమీద నాకు అదో విధమైన ప్రేమ, సానుభూతి కలిగాయి. కర్టెన్‌మీద జంటసర్పాలు నన్ను దీవించుతున్నట్టుగా తలలూపాయి గాలికి.

"మీ యింటికి వచ్చినందుకు చక్కటి గాథ తెలిసింది. మావాళ్ళందరికీ చెప్తా" అని వచ్చేశాను గబగబా. ★

[దీని సారాంశం కల్పనగాదు. యథార్థం.]